RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా          చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948666969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 214 పేజీలు:08 మంగళవారం20జనవరి2026



## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

ప్రజా గొంతుక డెస్క్ మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని గడ్డం ప్రసాద్‌కు జస్టిస్ సంజయ్ కరోల్ ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. అన్ని పిటిషన్లపై విచారణను వచ్చే నెల 6కు వాయిదా వేసింది.కాగా, పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేల విషయంలోనూ సుప్రీంకోర్టులో పలుసార్లు విచారణ జరిగింది. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న శాసనసభ్యులపై దాఖలైన అనర్హత పిటిషన్లపై 3 నెలల్లోపు నిర్ణయం వెలువరించాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలను స్పీకర్ పాటించలేదని విపక్ష నేతలు అంటున్నారు.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావు నోటీసులు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో బీఆర్ఎస్ అగ్ర నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు సిట్ నోటీసులు జారీ చేసింది.మంగళవారం (జనవరి 20) ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో సిట్ అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాలని ఆ నోటీసులో స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో వ్యవస్థను దుర్వినియోగం చేసి ప్రతిపక్ష నాయకులు, న్యాయమూర్తులు, సొంత పార్టీలోని అసమ్మతి నేతలు మరియు వ్యాపారవేత్తల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారనే తీవ్ర ఆరోపణలు ఉన్నాయి.

## మహిళల జోలికి వస్తే తాట తీస్తా.!..

ప్రజా గొంతుక డెస్క్ ఎంపీ రేణుక చౌదరీ మాట్లాడుతూ మహిళలు ఎలాంటి దుస్తులు ధరించాలో చెప్పడానికి మీరెవరని ఆమె ప్రశ్నించారు. అదే విధంగా సోషల్ మీడియా వేదికగా పిచ్చి పిచ్చిగా మాట్లాడితే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. మహిళల్ని అణగతొక్కేందుకు ప్రయత్నిస్తే గట్టిగా బుద్ధి చెప్తామన్నారు.మహిళల విషయంలో ఫేక్ వార్తలు , ట్రోల్ లను సహించబోమన్నారు.





## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవం

ప్రజా గొంతుక డెస్క్ బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నితిన్ నబీన్ ను ప్రతిపాదిస్తూ 37 సెట్ల నామినేషన్లు దాఖలయ్యాయి. వేరెవరూ పోటీకి నిలవలేదు. దీంతో నబీన్ అధ్యక్ష పదవి లాంఛనంగా మారింది. ఒకవేళ ఎవరైనా పోటీకి దిగితే రేపు ఎన్నికలు నిర్వహించేందుకు బీజేపీ నిర్ణయించింది. అయితే ఎవరూ అధ్యక్ష పదవికి పోటీలో నిలవకపోవడంతో బీజేపీ కొత్త దళపతిగా నబీన్ ఎన్నిక ఏకగ్రీవమైంది. నబీన్ రేపు ఉదయం 11 గంటలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరు కానున్నారు.భారతీయ జనతా పార్టీ తన అగ్ర సంస్థాగత నాయకత్వంలో మార్పును చూడబోతోంది. నితిన్ నబీన్ పార్టీ తదుపరి జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పని చేస్తున్నారు. 45 ఏళ్ల నబిన్ బీజేపీకి నాయకత్వం వహించే అతి పిన్న వయస్కుడైన నాయకుడిగా అవతరిస్తారు. జనవరి 2020 నుండి ఈ పదవిలో ఉన్న జేపీ నడ్డా తర్వాత ఆయన పదవిని చేపడతారు. బీజేపీ 12వ జాతీయ అధ్యక్షుడిగా జనవరి 20న ఆయన అధికారికంగా బాధ్యతలుస్వీకరించనున్నారు.

## నేతన్నలకు మరో గుడ్ న్యూస్

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలోని నేతన్నలకు ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ తెలిపింది. 2025-26కు సంబంధించి మొదటి విడత త్రిఫ్ట్ నిధుల విడుదల చేసింది. ఈ మేరకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత అధికారికంగా వెల్లడించారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడత త్రిఫ్గ ఫండ్ నిధులను జారీచేసినట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలియజేశారు. చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో రూ.1.67 కోట్లు జమ చేశామన్నారు. ఈ మేరకు సోమవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. ఏటా రూ.5 కోట్ల మేర త్రిఫ్ట్ ఫండ్ నిధులు చేనేత సహకార సంఘాలకు అందజేస్తామని సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఎన్నికల ముందు హామీ ఇచ్చారన్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం20
జనవరి2026



# ఉచిత కంటి వైద్య పరీక్షలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 19:మెదక్ జిల్లా.శివంపేట మండలం,చెంది గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఆక్సివిజన్ లేజర్ కంటి హాస్పిటల్ మేడ్చల్ వైద్య బృందం చండీ గ్రామం లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ గైనిబైటి ప్రవీణ్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సౌజన్య నరేష్, వార్డు సభ్యులు ఉదరి ఆంజనేయులు, కక్ర వీరేష్,అబ్దుల్ లతీఫ్,శ్రీనివాస్ గౌడ్, రాజు గ్రామస్తులు సంజీవ చారి,బాల్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్ నవీన్, మల్లారెడ్డి, ఆంజనేయులు గౌడ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# పోతారం సర్పంచ్ ని సన్మానించిన మండల అధికారులు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 19: మెదక్ జిల్లా. మనోహరాబాద్ మండలంలో ఇటీవల గెలుపొందిన సర్పంచుల సమావేశాన్ని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. మండలంలోని పోతారం గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన పుట్ట వినోద మహేందర్ ను ఎంపీడీవో,ఆర్డీవో,ఎమ్మార్వోలు శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, మరియు ఎంఆరచవతీతీచ కార్యాలయ సిబ్బంది, మండలంలోని నూతనంగా గెలుపొందిన వివిధ గ్రామాల సర్పంచులు,తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రయాణం జాగ్రత్త



ప్రజా గొంతుక డెస్క్ జనవరి 19 హుస్నాబాద్- కరీంనగర్ రిపోర్టర్ గుగులోతు రమేష్ నాయక్ బర్మాత్ మనోహర్ % శంకర్ హుస్నాబాద్ కు చెందిన మనోహర్ అనే యువకుడు అమెరికాలో స్థిరపడిన మనోహర్ సెలవుల్లో తన స్వగ్రామనికి వచ్చిన సమయంలో 10-11 మధ్యలో బైకు అదుపుతప్పి మనోహర్ కరెంటు స్తంభానికి ఢీకొని చనిపోవడం జరిగింది ఫుల్ నాయక్ తండ గ్రామంలో విషాద ఛాయల్లో గ్రామం వంగ రామయ్య పల్లి సర్పంచ్ భూక్యా రాజేశ్వరి తిరుపతి మాట్లాడుతూ మంచికి మారుపేరుగా నిలిచినా మనోహర్ ఈరోజు మా నుంచి దూరం కావడం చాలా బాధాకరం అలాగే రోడ్డు ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించడం చాలా అవసరమని మరి ముఖ్యంగా యువత బాధ్యతను మర్చిపోవద్దు కష్ట సుఖాల్లో ప్రతి యువత అలోచించి అనవసరమైన విషయాల్లో ముందుకు వెళ్లొద్దు ఠ ప్రతి విషయాన్ని పెద్దలతో కావచ్చు అమ్మానాన్నలతో కావచ్చు షేర్ చేసుకోవడం చాలా మంచిది అమెరికాలో పనిచేస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచినా నువ్వు నిన్ను కోల్పోవడం చాలా బాధాకరం వంగ రామయ్యపల్లి సర్పంచ్ భూక్యా రాజేశ్వరి-తిరుపతి



# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

## గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమావేశం

శివంపేట మండలంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమావేశం నిర్వహించడం జరిగింది ఇటి సమావేశానికి మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొనాలని చెప్పి మరియు మండలంలో పార్టీని బలోపేతం చేయడానికి కలిసికట్టుగా అందరు కూడా కృషి చేయాలని చెప్పి మాట్లాడడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతూర్ రమేష్,అల్లిపూర్ శ్రీనివాస్ వెంకటరెడ్డి రాజిరెడ్డి ఇంద్రసేనారెడ్డి పాండియా నాయక్ యాదవ్ నరసింహ చారి కృష్ణ చిన్న వెంకటేష్ లింగోజిగూడ సత్య ప్రవీణ్ రమేష్ నాయక్ మాన్సింగ్ నాయక్ కన్య మహేష్ శ్రీకాంత్ రాజు వెంకటేష్ శంకర్ గౌడ్ అశోక్ కందికొండ అశోక్ రెడ్డి రాజశేఖర్ అంజిరెడ్డి నాగరాజు ప్రభాకర్ రెడ్డి ప్రహ్లాచారి తిమ్మాపూర్ కృష్ణస్వామి నర్సింలు మల్లేష్ జగన్ రాజు నాయక్ సత్యనారాయణ నర్సింలు సత్యనారాయణ నర్సింలు వినోద్ దత్తు రాజు నాయక్ గణ నాయక్ మాన్సింగ్ శ్రీనివాస్ తదితరులు గ్రామ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# జాన్ పహాడ్ దర్గా వద్ద భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లను, అభివృద్ధి పనులను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్ పహాడ్ దర్గా ఉర్సు సందర్భంగా భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంజూరు చేసిన 50 లక్షల అభివృద్ధి నిధులతో మజీద్ చుట్టూ సీసీ రోడ్డు, దర్గా వద్ద హుజూ ఖానా, హజ్రత్ మొళి భావి వద్ద ప్రహరీ గోడ,భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లను చేసేందుకు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు స్థానిక సర్పంచ్ భూక్యా చరణ్ సింగ్ లు మాజీ ఎంపిపి భూక్యా గోపాల్ నాయక్, మాజీ జడ్పీటిసి మాలోత్ మోతీలాల్ నాయక్ లతో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ సహకారంతోనే గతంలో కోట్ల రూపాయలు నిధులతో దర్గా వద్ద అభివృద్ధి చేశామని ఇప్పుడు కూడా మంత్రి ఉత్తమ్ మంజూరు చేసిన అభివృద్ధి నిధులతో పనులు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు నీమానాయక్, కవితకిరణ్ , సైదా నాయక్, మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు మీసాల ఉపేందర్, దర్గా ముజావర్ జానీ,నాయకులు వెచ్చాల శ్రీకాంత్,భూక్యా నాగరాజు, రాము షేక్ సైదులు మల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సోలాపూర్ ఎన్నికల్లో గెలిచిన

## తెలంగాణ ప్రాంత గుర్రం సత్యనారాయణ



హైదరాబాద్ జనవరి 19 ( ప్రజా గొంతుక ) మహారాష్ట్ర లోని సోలాపూర్ లో నిన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన పద్మశాలి బిడ్డ బిజెపి అభ్యర్థిగా కార్పొరేటర్ గా గెలిచి అందరిని ఆశ్చర్యపరిచాడు. పల్లెర్ల గ్రామానికి చెందిన గుర్రం రామయ్య కుమారుడు సత్యనారాయణ వ్యాపార రీత్యా మహారాష్ట్ర రాష్ట్రంలోనూ సోలాపూర్ లో నివసిస్తున్నాడు. ఇటీవల జరిగిన సోలాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థిగా 13 వ వార్డు కార్పొరేటర్ గా పోటీ చేశాడు. ఎన్నికలలో గుర్రం సత్యనారాయణ విజయం సాధించారు.పద్మశాలి కుటుంబానికి చెందిన ఈయన కుటుంబం మొత్తం వ్యాపారం నిమిత్తం షోలాపూర్ లో నివసిస్తూ ఉన్నారు. నిత్యం స్థానిక ప్రజలతో సఖ్యత తో ఉంటూ ఉండడం ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ ఉండడం ఇతని గెలుపు కు పునాది అయింది. స్వతహాగా దైవభక్తి ఉండడం సనాతన ధర్మంపై నిత్యం అనేక కార్యక్రమాలు నిర్వహించడం కూడా ఇది గెలుపుకు పునాదిగా మారింది. సోలాపూర్ నగరపాలిక ఎన్నికలలో ఇతనిని గుర్తించిన భారతీయ జనతా పార్టీ నాయకత్వం స్థానిక 13 వ వార్డు అభ్యర్థిగా రంగంలో దింపింది. దాంతో ప్రజాసేవ పై స్పందించే సత్యనారాయణ ను ప్రజలు గెలిపించారు.

# మున్సిపల్ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా పనిచేయాలి ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా సోమవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ భీమా గార్డెన్స్ లో నిర్వహించిన మునిసిపల్ ఎలక్షన్స్ సమీక్ష సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల నుంచి ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వము ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటు తెలంగాణ రైసింగ్ నినాదంతో అభివృద్ధి పదశీ లో దూసుకు వెళ్ళిపోతుంది. అని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో మున్సిపాలిటీ మరింత అభివృద్ధిలో దూసుకుపోతుందని ఎవరికి టికెట్ వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. మంత్రి వివేక్ గడిచిన రెండు సంవత్సరాలలో 120 కోట్ల అభివృద్ధి పనులను చేయించారని, 15 కోట్లతో రెండు రోజుల క్రితం శంకుస్థాపన చేసి అభివృద్ధికి సంకేతం ఇచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి టౌన్ ప్రెసిడెంట్ పల్లె రాజు,గోపతి రాజయ్య, ఓడ్నాల శ్రీనివాసు,గాండ్ల సమ్మయ్య 22 వార్డుల కాంగ్రెస్ ఆశావాహులు మద్దతుదారులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ ఆలయవార్షికోత్సవం లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జనవరి 19 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని హెచ్.ఏ.ఎల్ రాఘవేంద్ర కాలనీ సుచిత్ర శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవాలయం పంచమ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముత్యాలమ్మ దేవాలయ పంచమ వార్షికోత్సవ



కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.... ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారి కృప అందరిపై ఉండాలని కోరారు. అనంతరం కమిటీ వారు శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుంట సిద్దిరాములు, నాగిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజేశ్వర్, సిహెచ్ రాజు, డి బాలరాజు, ఆచార్యులు, గుమ్మడి మధుసూదన్ రాజు, ప్రవీణ్ కుమార్, జ్ఞానేశ్వర్, బాలప్ప, కుంట పద్మ, కల్పన, అరుణ రెడ్డి, శ్రీకాంత్, రమేష్ మంజల్కర్ ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# అన్నిరకములడిజిటల్,ఇంటర్నెట్




ఆన్లైన్ సేవలు ఒకేచోట..ఎమ్మెస్ డిజిటల్ సెంటర్ మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి ఎమ్మెస్ డిజిటల్ సర్వీస్ నందు సెంట్రల్ గవర్నమెంట్ ఠ స్టేట్ గవర్నమెంట్. జీఎస్టీ, ఐ టి ఆర్, ఉద్యమ రిజిస్ట్రేషన్, ఎం ఎస్ ఎం ఇ, పిఎఫ్ అండ్ ఈఎసచవతీతీచ ,రిజిస్ట్రేషన్, ట్రేడ్ లైసెన్స్, లేబర్ లైసెన్స్, ఫుడ్ లైసెన్స్, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య శ్రీ, ఈ-శ్రమ కార్డు, అభ హెల్త్ కార్డ్, జనన ఠ మరణ ధృవీకరణ పత్రం, సీనియర్ సిటిజన్ కార్డ్, ఆధార్ అడ్రస్ అప్డేట్, పాన్ దరఖాస్తు, ఓటరు కార్డుదరఖాస్తు, ఆధార్ నవీకరణ, ఆధార్ ఏఈపిఎస్, నగదు డిపాజిట్, నగదు ఉపసంహరణ, అన్ని వాహనాల బీమా, ఆరోగ్య బీమా, బ్యాంకు ఖాతా తెరవడం, విమాన టికెట్, బస్సు టికెట్, రైలు టికెట్ బుకింగ్ అన్ని రకాల బ్యాంకింగ్, అన్ని రకాల ఆన్?లైన్ సేవలు, గృహ రుణాలు అందుబాటులో ఉన్నాయి. ఈ విధంగా అన్ని రకాల సేవలకై దేవేందర్ నగర్ ఫేస్ 2కాలనీ బోడుప్పల్ నందుగల మల్లెపాక శేఖర్ కాంత్ సంప్రదించవలసిన నెంబర్లు 040 31513389, 9030403253. మరిన్ని పూర్తి సమాచారానికై ఈ కింద ఉన్న అడ్రస్ ను సంప్రదించగలరు చిరునామా: ప్లాట్ నెంబర్.1078, దేవేందర్ నగర్ ఫేస్ - 2 జిహెచచవతీతీచంసి బోడుప్పల్, తెలంగాణ -500 092.



# కల్లూరు మున్సిపాలిటీ రాబోయే ఎన్నికలు సన్నాహ సమావేశం లో పాల్గొన్న రాష్ట్రనాయకులు సండ్ర

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు కల్లూరు మండలం కల్లూరు మున్సిపాలిటీ లో జరగబోయే ఎన్నికల గురించి ప్రతి ఒక్క నాయకుడు ప్రతి ఒక్క కార్యకర్త గెలుపు కోసం కృషి చేయాలనీ సూచించారు అదే విధంగా ఏదైతే పంచాయితీ ఎన్నికల లో ఎలాగైతే గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసారో అలాగే మున్సిపాలిటీ ఎన్నికలు కోసం కూడా అదేవిధంగా కష్టపడాలని నిర్దేశించారు ప్రతి ఒక్క దీ=గా నాయకులు కార్యకర్తలు మన ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధి ని ప్రజల్లోకి తీసుకువెళ్ళి అవగాహనా కల్పించి కాంగ్రేస్ మోసపూరిత మాటలు తిప్పి కొట్టె విధంగా మనం ప్రజల్లోకి చురుగా ప్రచారం తీసుకుపోవాలని చూసించారు అలాగే ఎన్నో ఎల్ల కళ ఇండోర్ స్టేడియం కానీ హాస్పిటల్ కానీ సీసీ రోడ్స్ ప్రతి ఒక్క అభివృద్ధి పనులు మన ప్రభుత్వం లో చేయటం జరిగిందని అన్నారు ప్రతి ఒక్క విష్యాన్ని గుర్తుపెట్టుకొని ఒక్క సైనికుడిలా రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం వైపు మన నడవడికలు ఉండాలని తెలియజేయసారు కార్యక్రమం లో దీ=గా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనటం జరిగింది.

# అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు



ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు సీనియర్ కాంగ్రెస్ నాయకులుచిడెం మోహన్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్వెంకటాపురం జనవరి 19 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా,వెంకటాపురం మండలం, బిసి మర్రిగూడెం గ్రామపంచాయతీ,లో నిర్మాణం పూర్తి అయిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి విచ్చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చిడెం మోహన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ సోమవారం వెంకటాపురం మండల కేంద్రం శివారు బీసీ మర్రిగూడెం పంచాయతీలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి వారు హాజరై, లబ్ధిదారుడు మోటం రాజేష్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అర్హులైన పేదలకు దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. లబ్ధిదారుడు మోటం రాజేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని, ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్ సర్వీసు, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇల్లు వంటి అనేక సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలకు భరోసా కల్పించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ మర్రిగూడెం సర్పంచ్ సురిటి రాజేశ్వరి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిడెశీ సాంబశివరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలసాని వేణు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టం సాయి, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీరాముల రమేష్, నాయకులు గుండమల్ల కిరణ్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రభుత్వం అంటేనే అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు మంజూరు చేసి మారుమూల ప్రాంతాల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పనిచేయడమేనని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చిడెం మోహన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ అన్నారు.



# పాఠశాలకు తాళం వేసిన మాజీ సర్పంచ్

బిల్లులు రాలేదని ఆవేదన వెంటనే స్పందించిన అధికారులు వలిగొండ జనవరి 19 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని సంగెశీ గ్రామంలో సోమవారం ప్రభుత్వ పాఠశాల గేటుకు మాజీ సర్పంచ్ కీసరిరామ్ రెడ్డి తాళం వేశారు సోమవారం ఉదయం పాఠశాల స్పెషల్ క్లాస్ ఉండడంతో ఎనిమిది గంటలకు విద్యార్థులు తాళం గేటును చూసి బయట నిలబడి పోయారు సమాచారం వెంటనే గ్రామస్తులకు అధికారులకు తెలియగానే అధికారులు ఫోన్లో మాట్లాడి గేటు తాళాలు తీయించడంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారుసర్పంచిని వివరణ కోరగా తాను గతంలో పాఠశాల అభివృద్ధికి 30 లక్షల పైబడి పనులు చేయించానని కేవలం నాకు ఐదు లక్షల రూపాయలు మాత్రమే వచ్చాయని మిగతా 28 లక్షల పైబడి రూపాయలు రాకపోవడంతో ఆందోళన చెంది గేటుకు తాళం వేశాననిఅధికారులు ఫోన్లో మాట్లాడి బిల్లులు వచ్చేలా చేస్తామని హామీ ఇవ్వడంతో తాళం తీయడం జరిగిందన్నారు యాదాద్రిడీఈవోవివరణ మాజీ సర్పంచ్ రామ్ రెడ్డికి గతంలో బిల్లులు రావలసిన మాట వాస్తవమేమనని తాము పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో బిల్లులు ఉన్నాయని వెంటనే బిల్లులు మంజూరయ్యేలా పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లానని ఆయన అన్నారు



# గణతంత్ర వేడుకలో అంబేద్కర్ చిత్రపటం తప్పనిసరి

వలిగొండ జనవరి 19 ప్రజా గొంతుకప్రతినిధి ఈ నెల 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలో రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం పెట్టాలని వలిగొండ మండలానికి చెందినమాల మహానాడు నాయకులుసోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) భాస్కరరావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రతి గ్రామం నుండి జిల్లా వరకు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలలో అంబేద్కర్ చిత్రపటం ఉండేలా సూచించాలని సోమవారంఅడిషనల్ కలెక్టర్ ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో పెరమళ్ళ యాదగిరి. వల్లమల్లరత్నయ్య . కాశమల్లశేఖర్ . కట్టసురేష్ . కూచుమల్లకుమార్ .నాగేంద్ర స్వామి .బెల్లపు కృష్ణస్వామి. వెంకటేశం. తదితరులు పాల్గొన్నారు



# పారిశుధ్య కార్మికులతో కలసి ..

చీపురు పట్టి ..శుభ్రం చేసి..స్ఫూర్తినిచ్చిన గ్రామ వార్డు మెంబెర్ ముత్యాల కిషన్యాదాద్రి భువనగిరిజనవరి 19 ప్రజా గొంతుక ప్రతినిధి పరిశుభ్రత తోనే ఆరోగ్యంగా ఉండగలమని నీర్నెముల గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంనీర్నెముల గ్రామ 6వ వార్డు మెంబెర్ ముత్యాల కిషన్ అన్నారు. సోమవారం 6వ వార్డు లో పారిశుధ్య కార్మికులతో కలసి చీపురు పట్టి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా వార్డు సభ్యులు ముత్యాల కిషన్ మాట్లాడుతూ మన ఇంటితో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని వార్డు మెంబెర్ సూచించారు.. చెత్తను కాలువల్లోను, రోడ్ల పక్కన వేయకుండా పారిశుధ్య కార్మికులు ఇంటివద్దకు వచ్చినప్పుడే చెత్తను అందించాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంచడం వల్ల పర్యావరణ పరిరక్షణ, వ్యాధుల నివారణకు దోహదపడుతుందని అయన తెలిపారు. తడి, పొడి చెత్త వేరు వేరుగా వేసుకోవాలని వార్డు సభ్యులకు అవగాహన కల్పించాలరు. అక్కడే ఉన్నపారిశుధ్య కార్మికులతో వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించే సమయంలో ఖచ్చితంగా గ్లౌస్ లు, మాస్క్ లు ధరించాలని వారు సూచించారు. పారిశుధ్య కార్మికులకు ఖచ్చితంగా ఆరోగ్య పరీక్షలు ప్రతి నెల చెపించుకొని పారిశుధ్య కార్మికులు పోషకాహారాన్ని తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని వారు పారిశుధ్య కార్మికులకి సూచించారు.6వ వార్డును పారిశుధ్య కార్మికులతో కలిసి శుభ్రం చేయడంతో గ్రామస్తులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ వార్డు సభ్యులు ముత్యాల కిషన్ ను అభినందించారు.



# నావికాదళంలో ఎంపికైన నవీన్ కు

## సర్పంచ్ పావని దస్తగిరి ఘన సన్మానం

జగిత్యాల జిల్లా జనవరి 19 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చెందోలి గ్రామానికి చెందిన అంకతి సమత. తిరుపతి గార్ల కుమారుడు అంకతి నవీన్ భారత నావికాదళ సీనియర్ సెకండరీ రిక్రూట్మెంట్ ఇటీవల విడుదల చేసిన ఫలితాలలో ఉద్యోగానికి ఎంపిక అవడం జరిగింది దేశానికి సేవ చేయాలన్న సంకల్పంతో ఎన్సిసి లో చేరి భారత నావికాదళనికి సంబంధించిన పరీక్షలకు సాధన చేసి గత సంవత్సరం పరీక్ష రాసి శారీరక సామర్థ్య పరీక్షలు పూర్తి చేయగా నవీన్ కి ఉద్యోగం రావడం తో చందోలి గ్రామానికి చెందిన సర్పంచ్? జక్కుల పావని దస్తగిరి ఉప సర్పంచ్ దొనకొండ గంగాధర్ నవీన్ మరియు వారి తల్లిదండ్రులకు సంఘ భవనం ఆవరణంలో పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్? మాట్లాడుతూ.. గ్రామాల్లోని యువకులు ప్రభుత్వ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ఉద్యోగాలకు ఎంపిక కావడం హర్షనీయమన్నారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ లక్ష్య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చింతం వార్డు సభ్యులు జక్కుల లక్ష్మీరాజ్యం మామిడాల నాగరాజు పల్లెల నారాయణ యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# వీరన్నపేట గ్రామానికి తన వంతు సహాయం.

ప్రజా గొంతుక చేర్యాల: మండల కేంద్రంలోని వీరన్నపేట గ్రామానికి నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ శైలజ శివశంకర్ గ్రామ ప్రజలకు డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ ను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు లక్ష రూపాయల వ్యయంతో ఫ్రీజర్ బాక్స్ ను అందించడంతో పాటు ఎవరికైనా అవసరం వచ్చినప్పుడు ఉచితంగా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పాలకమండలి సభ్యులు అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమం చేపట్టడం మానవత సేవబావశీ తో పాటు గ్రామ ప్రజల అండగా నిలవాలని, మంచి ఉద్దేశంతో చేపట్టాలని అని అన్నారు.

# తారుపల్లి ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజా గొంతుక (జనవరి 19) కాల్వ శ్రీరాంపూర్ :జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తారుపల్లిలో ఎస్సెస్సీ 2004-2005 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు సోమవారం సాయంత్రం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కేజీఎన్ ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి, క్రమశిక్షణ, సత్ప్రవర్తన పెంపొందించి సన్మార్గంలో నడిపించిన గురువులను శాలువాలు, మెమొంటోలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. బాల్యం నాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు.విజ్ఞానాన్ని పంచిన గురువుల చెంత మోకరిల్లి ఆనంద భాష్పాలు రాలుస్తూ తమ ఆత్మీయతను చాటారు. సుమారు రెండు దశాబ్దాల విరామానంతరం తమ గురువులను కలుసుకునే మహదావకాశం వచ్చినందుకు మిక్కిలి సంతోషపడ్డారు.తాము భోధన చేసిన విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత స్థానంలో నిలవడంతో ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన గురువులందరు ఆనందంతో ఉప్పొంగి పోయారు. పట్టుదలతో పని చేస్తే విజయం మీదేనని వారన్నారు. ఉన్న ఊరు, కన్నతల్లి, విద్యనందించిన గురువులకు గొప్ప పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తమ శిష్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నార్ల వెంకన్న,హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్కెంసారపు సమ్మయ్య, ఉపాధ్యాయులు సాదుల మొండయ్య, ఉషారాణి, శ్యాంసుందర్, సదాశివరెడ్డి, ఈర్ల సమ్మయ్య, కిరన్ కుమార్, రమేష్, శ్రీధర్, గౌసొద్దీన్, సతీష్, రవీందర్ రెడ్డి పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు బిల్ల మంగ, లడే శ్రీలత,దోబిల మాధవి,కళ్యాణి, నాంపల్లి రఘు మోహన్, కానిగంటి అంజయ్య, మహేందర్, శ్రీనివాస్, బండ మొండయ్య, కానిగంటి రమేష్, అంజయ్య, కుమార్, తిరుపతి, అశోక్, సురేష్, రాజు, వెంకటేష్ పలువురు పాల్గొన్నారు.

# మల్కాజగిరి ఎంపీ రాజేందర్ కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి



ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి ఎన్ ఎఫ్ సి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల కోసం మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను వారి నివాసం శామీర్ పేటలో కలిసి ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారీ లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.త్వరలోనే కో ఆర్డినేషన్స్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూఈవంతెనను సుమారు 45 సంవత్సరాల క్రితం అప్పటి అవసరాలకు అనుగుణంగా నిర్మించారు. ఈ ప్రాంతంలో జనాభా వేగంగా పెరగడం, కొత్త కాలనీలు విస్తరించడంతో ప్రస్తుతం ఈ వంతెన ట్రాఫిక్?ను మోయలేకపోతోంది. ఇది హబ్సిగూడా నుండి ఈసీఐఎల్?కు, బోడుప్పల్ నుండి ఈసీఐఎల్?కు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో రోజూ వేలాది మంది ప్రయాణికులు దీనిపై ఆధారపడుతున్నారు.వంతెన వెడల్పు తక్కువగా ఉండడం వల్ల తీవ్రమైన ట్రాఫిక్ జామ్?లు ఏర్పడి, స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, చిన్న పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల రోజువారీ జీవితం తీవ్రంగా ప్రభావితమవుతోంది. ఏం పి రాజేందర్ మాట్లాడుతూ ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు అవసరం అని భావించిఈ పనుల కోసం ప్రత్యేక రైల్వే అభివృద్ధి ప్రణాళిక ( ఎస్ ఆర్ డి పి) కింద నిధులు ఇప్పటికే విడుదలైనట్లు నా దృష్టికి వచ్చింది. ఈ విషయాన్ని పరిశీలించి ఎన్ ఎఫ్ సి రైల్వే ఓవర్ బ్రిడ్జి వెడల్పు పెంపుకు అనుమతి ఇచ్చి ప్రజల కష్టాలు తీర్చగలరని కోరుతున్నాను. దీనివల్ల ప్రజలకు కలిగే ఇబ్బందులు తగ్గుతాయి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ ,చిగుళ్ల శ్రీనివాస్ ,దూళిమెట్ల దయాకర్ రెడ్డి కోదండం,ధర్మారెడ్డి, ఎండి ఉస్మాన్ ,రాజేష్ గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం20
జనవరి2026

# చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల్లో కలిసివచ్చే లౌకిక శక్తులతో సిపిఎం పార్టీ పోటీ



కలిసొచ్చే లౌకిక పార్టీలతో మున్సిపల్ చైర్మన్ గెలుపు. ఎండి పాషా,గోశిక కరుణాకర్,అవ్వారి రామేశ్వరి, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్) రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని, ప్రశ్నించే గొంతుకలకు,పట్టం కట్టాలని, కలిసొచ్చే లౌకిక శక్తులతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తామని, ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా పిలుపునిచ్చారు.సోమవారం రోజున స్థానిక సిపిఎం పార్టీ పట్టణ కార్యాలయం లో నిర్వహించిన సిపిఎం పార్టీ మున్సిపల్ కమిటీ కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.గతంలో సిపిఎం పార్టీ గా చౌటుప్పల్ మున్సిపాలిటీలో సర్పంచ్ గా ఎంపీటీసీలుగా గెలిచి అభివృద్ధి చేసినటువంటి పనులు మాత్రమే ఉన్నాయని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులు గెలిపిస్తే ప్రజా సమస్యలపై మున్సిపల్ కౌన్సిల్లో పోరాటం చేస్తారని, వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం పాలకవర్గంపై ఒత్తిడి తీసుకువచ్చి,వార్డుల అభివృద్ధికి కృషి చేస్తారని పేర్కొన్నారు. సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోషిక కరుణాకర్ మాట్లాడుతూ అవినీతి లేకుండా సుపరిపాలన అందిస్తామని తెలిపారు.చౌటుప్పల్ మున్సిపాలిటీలో 20 వార్డుల్లో శాఖలు ఏర్పడి ఉన్నాయని, కలిసి వచ్చే లౌకిక శక్తులతో 20 వార్డుల్లో కలిసి పోటీ చేస్తామని, చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. గతంలో చౌటుప్పల్ లో వరదలు వచ్చి చెరువు, నీటితో చౌటుప్పల్ కొంత భాగం మునిగినప్పుడు ప్రజలకు అండదండగా ఉండి ప్రాణ, ఆస్తి ,నష్టాలు కలుగకుండా కాపాడిన చరిత్ర ప్రజాప్రతినిధులుగా మాకు దక్కిందని అన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారి రామేశ్వరి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు.గతంలో సిపిఎం సర్పంచ్ గా జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత అదేవిధంగా ఎన్నికైన కౌన్సిలర్లు నీతిగా, నిజాయితీగా, పాలన కొనసాగించారని గుర్తు చేశారు. మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు దండ అరుణ్ కుమార్, అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిఎంపిఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు బండారు నరసింహ, సిపిఎం పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్, సిఐటియు నాయకులు బత్తుల దాసు, రైతు సంఘం నాయకులు ఆకుల ధర్మయ్య, ఉష్కాగుల శ్రీను, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌కిమంత్రిపదవి ఇవ్వాలి..డాక్టర్ అశోక్ యాదవ్



ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిది యాదవ ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి, అన్నా అంటే నేనున్నా అంటూ ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు చిన్న శ్రీశైలం యాదవ్ అన్న కుమారుడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ మంత్రులు ఎమ్మెల్యేలు కలిసి కి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అన్నారు. తెలంగాణలో రాష్ట్ర వ్యాప్తంగా 20% శాతం జనాభా ఉన్న గొల్ల కురుమ లకు మంత్రి పదవి ఇచ్చి తగిన న్యాయం చేయాలని యాదవ సామాజిక వర్గంలో ఒక్క మంత్రి పదవి కూడా లేదు. ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి మంత్రి పదవి ఇవ్వాలని చెన్నూరు నియోజకవర్గం శాసనసభ్యులు మైనింగ్ శాఖ కార్మిక శాఖ మంత్రివర్యులు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ఇన్చార్జిగా తీసుకొని బారి మెజారిటీతో నవీన్ యాదవ్ గెలుపుకు కృషి చేసిన మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికి హృదయపూర్వకంగా కృతజ్ఞత ధన్యవాదములు తెలియజేస్తూ అదేవిధంగా మంత్రి పదవి కోసం తమ వంతు సహకారాన్ని అందించాలని తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మర్యాదపూర్వకంగా తెలియజేస్తూ మా ఈ డిమాండ్ ని అంగీకరిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అన్నారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల గౌరవ అధ్యక్షులు కొమ్ము లింగన్న యాదవ్ ,చెన్నూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మిండే మల్లేష్ యాదవ్, భీమవరం మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ ,మండల నాయకులు ఉపసర్పంచ్ కోలాకిట్టయ్య యాదవ్ ,మండల ప్రధాన కార్యదర్శి ధారవేణ తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షులు కేశవేణి సత్యనారాయణ యాదవ్, యాదవ సంఘం యూత్ అధ్యక్షులు పుట్ట రాజేందర్ ,యాదవ సంఘం అధ్యక్షులు తువ్వ తిరుపతి యాదవ్ యాదవ్ కొమ్ము కొమరన్న యాదవ్ ,చవ్వ శివయాదవ్ ,మారం మల్లేష్ యాదవ్ నాయకకులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ నిధులతో గద్వాల రైల్వే స్టేషన్ అభివృద్ధి



-దక్షిణ మధ్య రైల్వే డివిజన్లో అతిపెద్ద రైల్వే స్టేషన్ లో గద్వాల రైల్వేస్టేషన్ ఒకటి.-అమృత్ భారత్ స్టేషన్ ఎంపికలో గద్వాల ఒకటిమహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె. అరుణమ్మ గారి కృషి తో , సహకారం తో గద్వాల రైల్వే స్టేషన్ అభివృద్ధి.. గద్వాల పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ అమృత్ భారత్ స్టేషన్ కింద ఎంపిక కావ డంతో ఈరోజు స్టేషన్ లోఅభివృద్ధి పను లను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్య క్షులు రామాంజనేయులు మరియు బిజెపి నాయకులుఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ..గద్వాల రైల్వే స్టేషన్ అభివృద్ధిలో మహబూబ్ నగర్ ఎంపీ డికె. అరుణమ్మ గారి పాత్ర కీలకంగా పోషించా రని,ముఖ్యంగా కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గారిని కలిసి పెండింగ్ పను లకు ,ప్రాజెక్టులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అమృత్ భారత్ పథకం కింద స్టేషన్ ఆధునికరణకు, స్థానిక ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరడం జరిగింది.ఈ ప్రాజెక్టు ద్వారా స్టేషన్ రూపు రేఖలు మారుతాయి అని ఇది గద్వాల జిల్లాకు ముఖ్యమైన రవాణా కేంద్రం గా మరనుందని అన్నారు. దాదాపుగా 15 కోట్ల పైగా గద్వాల రైల్వే స్టేషన్ కు నిధులు రావడంతో ఆధునిక సౌకర్యాలు మెరుగైన ట్రాఫిక్ నిర్వహణ, ప్లాట్ ఫారం, ఎస్కులేటర్లు, లిఫ్ట్ లు ,అధునాతన టాయిలెట్స్, పార్కింగ్ సౌకర్యం, గార్డెనింగ్, వెయిటింగ్ హాల్లు, మరియు ప్రాంతీయ నిర్మాణ నమూ నాలతో స్టేషన్ ఆధునికరణంగా మార నుంది.గద్వాల రైల్వేటేషన్ అతి పురా ణతానమైనది. రాయచూర్ రైల్వే లైన్ ప్రారంభం కావడంతో ఇది జంక్షన్ గా మారింది . గద్వాల మాచర్ల కొత్త లైన్ స్టేషన్ లు కనెక్ట్ జంక్షన్ గా మారే అవకా శం ఉందని, ప్రస్తుతం గద్వాల రైల్వే స్టేషన్ లో దాదాపుగా 50 పైగా రైళ్లు రాకపోకలు సాగిస్తున్నడంతో , అభివృద్ధి పరంగా గద్వాల చేనేత చీరలు ,విద్య ,ఆరోగ్యం, వ్యాపారం,పర్యాటక కేంద్రం అన్ని విధా లుగా దోహదపడుతుందని అన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు, అక్కల రమా దేవి,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్స్పోటే, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షు రాలు సమత గౌడ్, ఓబీసీ మోర్చా అధ్య క్షుడు దాస్, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ,జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు డబ్బి లేటి నరసింహ,రాష్ట్ర బిజెవైఎంకార్యవర్గ సభ్యుడు ఢిల్లీవాలా కృష్ణ, మండల అధ్యక్షుడు శ్రీను,బిజెపి సీనియర్ నాయ కులు రజక నరసింహ ,మోహన్ రెడ్డి, గంజి పేట తిమ్మన్న,మార్కెట్ నరసింహ తదితరులు ఉన్నారు.

# మధురానగర్‌లో ఎన్‌సిడి అవగాహన



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- మధురానగర్ నగరంలోని జిహెచచవతీతీచంసి పార్క్ ఆవరణలో నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్?సిడి)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినాయక్ నగర్ యూపీహెచ్సి సిహెచచవతీతీచ రాము, పీహెచచవతీతీచన్ జానకమ్మ, మధురానగర్ బస్తీ దావఖాన మెడికల్ ఆఫీసర్ డా. వెంకట్, ఏఎనచవతీతీచం వి. మంగ పాల్గొన్నారు. డా వెంకట్ మాట్లాడుతూ మధుమేహం, రక్తపోటు, గుండెజబ్బులు, క్యాన్సర్ వంటి అంటువ్యాధులు కాని వ్యాధులు జీవనశైలి కారణంగా వేగంగా పెరుగుతున్నాయని తెలిపారు. పొగతాగడం, మద్యం సేవించడం, వ్యాయామం లేకపోవడం, జంక్ ఫుడ్ వల్లే ఈ సమస్యలు వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, సమతుల్య ఆహారం తీసుకోవాలని, రోజూ వ్యాయామం చేయాలని సూచించారు. ఎన్?సిడి వ్యాధులను తొలిదశలో గుర్తిస్తే నియంత్రణ సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు స్వరూప, ఝాన్సీ, యాక లక్ష్మి, సరిత, జ్యోతి, అలాగే కాలనీ వాసులు శ్రీనివాస్ రెడ్డి, సుమన్ గౌడ్, రవీందర్, సూరి, సుధాకర్ రెడ్డి, చంటి బాబు, రాజిరెడ్డి, మనోజ్, శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సన్ రైజ్ సంస్థ ద్వారా 3 అంగన్వాడీ కేంద్రాల్లో వస్తువుల పంపిణీ



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలం నారాయణపురం 3 అంగన్వాడీ కేంద్రాల్లో శ్రీ సామినేని మురారి సీనియర్ జర్నలిస్ట్ గారి మనవరాలు చిరంజీవి కంచేటి తను శ్రీ ప్రియ పుట్టిన రోజు సందర్భంగా బేబి చైర్స్, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు కుర్చీలు, చాపలు, వాటర్ క్యాన్స్, కుక్కర్ లు, టేబుల్స్,మొదలైన సుమారు 20,000 ల రూపాయల విలువైన వస్తువులు సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ మండలం ఎంపీడీవో ఏనుగు సురేష్ బాబు మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో అవసరమైన వస్తువులు పంపిణీ చేయటం అభినందనీయం అన్నారు. ఈ వస్తువులు పిల్లల కోసం మరియు గర్భిణీ స్త్రీలకు చాలా చక్కగా ఉపయోగపడతాయి అని చెప్పారు.తల్లాడ ఎంఈఓ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాలు అవసరం అనేవారికి ఉపయోగకరంగా ఉన్నాయని, ఇలా ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తున్న సన్ రైజ్ సంస్థ వారికి అభినందనలు తెలిపారు. బీజేపీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో రోజువారీ ఉపయోగించే వస్తువులు పంపిణీ చేయటం వల్ల చాలా ఉపయుక్తంగా ఉంటాయి అని, వీటిని సదుపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాలతీ దాస్, ఏనుగు కిరణ్ బాబు, ఐసీడీఎస్ సూపర్వైజర్, పంచాయతీ కార్యదర్శి ఎన్ వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# మల్దకల్ నూతన ఎస్సై ను ఘనంగా సన్మానించిన.

– నడిగడ్డ హక్కుల పోరాట సమితి మల్దకల్ మండల్ అధ్యక్షులు బి. విష్ణు జోగులాంబగద్వాలజిల్లామల్దకల్ మండ లం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి ముఖ్య నాయకులు మల్దకల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై కొండా శ్రీహరి ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మల్దకల్ మండలం లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేసి మండల ప్రజలకు సేవలు అందించా లని కోరారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి మల్దకల్ మండల అధ్యక్షుడు బి.విష్ణు మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్, నజుము ల్లా,మండల కార్యదర్శి ఉప్పరి కృష్ణ మండల నాయకులు చింత కిస్టన్న,కృష్ణ, గొర్లతిమ్మప్ప,గోపాల్,లక్ష్మన్న,బీసన్న,తిరుపతయ్య,, కేపీ.రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి 54 ఫిర్యాదుల స్వీకరణ

– జిల్లా కలెక్టర్ బి.యశీ సంతోష్ కుమార్ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలోని ప్రధాన సమావే శ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు అందరు విధిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు.సోమవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు లతో కలిసి కలెక్టర్ బి.యం.సంతోష్ ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. 54 వినతులు అందగా, వాటి పరిష్కారం కోసం సంబం ధిత శాఖల అధికారులకు అందించారు. ప్రజావాణి కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్య తను గుర్తించి జిల్లా అధికారులు తప్పని సరిగ అర్జీలను త్వరితగతిన పరిష్క రించేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ప్రజావాణి కార్యక్రమంలొ వివిధ శాఖల జిల్లా అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## తల్లాడ మాజీ ఎంపీపీ సోమవారం పలు కుటుంబాలను పరామర్శ ...కార్యక్రమంలో పాల్గొన్న అన్నారు గూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ ...



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు సోమవారం పలు కుటుంబాలను పరామర్శించారు,ఈ పరామర్శ కార్యక్రమంలో అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,బిఆరచవతీతీచస్ పార్టీ మండల నాయకులు, మరియు మరి కొంతమంది యువజన నాయకులు ఉన్నారు.కోపెల చెన్నయ్య కు ఘన నివాళులు : తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన బిఆరచవతీతీచస్ పార్టీ సానుభూతిపరులు కోపెల చెన్నయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు.సోమవారం ఆయన దశదిన కార్యక్రమం అన్నారుగూడెం నందు వారి గృహంలో జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ పీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై చెన్నయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు.మానుకొండ సీతారావమ్మకు శ్రద్ధాంజలి -ఏన్కూరు మండలం గార్లవడ్డు గ్రామానికి చెందిన మానుకొండ సీతారావమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.సోమవారం జరిగిన ఆమె దశదిన కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, బిఆరచవతీతీచస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు,ఆ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్, గోపాలపేట బిఆరచవతీతీచస్ నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు,నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, అన్నారుగూడెం బిఆరచవతీతీచస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కూరి రంగయ్య,లక్ష్మణ్, నరేష్ తదితరులు ఉన్నారు.

## లో లెవెల్ వంతెనతో ఆ రెండు గ్రామాల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు.



శిథిలావస్థలో కల్వర్ట్.ప్రజా గొంతుక (జనవరి 19) కాలువ శ్రీరాంపూర్: దశబ్దల క్రితం నిర్మించిన లో లెవెల్ కల్వర్ట్ కారణంగా ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారి సమస్య ప్రత్యేకంగా పునరాగం అవుతుంది.లో లెవెల్ వంతెనలతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు, గర్భిణీ స్త్రీల కష్టాలు, ఈ కష్టాలు తీరాలంటే హై లెవెల్ వంతెన నిర్మించాలని అ రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి కాలనీ, అంకంపల్లి,గ్రామాల ప్రజల, మండల కేంద్రం నుంచి అటువైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో అయితే లో లెవెల్ వంతెన పైనుంచి నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తుంది, కల్వర్టు నీటిలో మునగడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వాహనదారులు వాపోతున్నారు. జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే ఈ దారి ప్రధాన రహదారి కావడంతో, అష్ట కష్టాలు పడుతూ వాహనదారులు ఆ వంతెన పై నుంచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని జిల్లా కేంద్రం వెళ్లే వాహనదారులు వాపోతున్నారు. ఈ సమస్య ఎన్నో సంవత్సరాలుగా ఆ గ్రామ ప్రజలు బాధలు పడుతూనే ఉన్నారు. ఈ రెండు గ్రామాల వద్ద ఉన్న లో లెవెల్ వంతెన కారణంగా సమీప గ్రామాల రాకపోలు ఇబ్బందికరంగా మారింది దీంతో ఈ విషయంపై పలుమార్లు హై లెవెల్ వంతెనలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు, నాయకులకు వినతులు చేసినప్పటికీ ఎటువంటి పురగతి లేదు అని, అధికారులు వంతెనల పరిస్థితులు దృష్టి సారించకపోవడంతో ప్రమాదలు జరిగే అవకాశం ఉందని ఆ గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. హై లెవల్ వంతెన ఏర్పాటు చేయడం ద్వారా సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ వంతెన పలచోట్ల దెబ్బతిన్నడంతో ప్రమాద అంచనా ప్రయాణించల్సివస్తుందని, తాత్కాలికంగా మొరం పోసి నామమత్రపు పనులు చేస్తు అధికారులు, నాయకులు చేతులు దులుపుకుంటున్నారని, మళ్లీ వర్షాకాలం రాకముందే, బ్రిడ్జి నిర్మించాలని అంటున్నారు.ఈ కల్వర్ట్ పై నీటి ప్రవాహ సమయం లో ప్రమాదాలు సాధారణంగా మారాయి.శాశ్వత పరిష్కారంగా హై లెవల్ వంతెన నిర్మించి ప్రజల రాకపోకలకు ఇలాంటి అంతర్యం లేకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.





## ఈనెల 23న ఉచిత కంటి వైద్య శిబిరం..

ప్రజా గొంతుక (జనవరి 18) కాల్వ శ్రీరాంపూర్ : నాంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, కరీంనగర్ లయన్స్ క్లబ్ సహకారంతో ఈనెల 23న ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం,రక్తదాన శిబిరం నిర్వహించబడునని నాంది చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో వసంత పంచమి రోజున, సరస్వతి పూజా కార్యక్రమంలో అనంతరం, ఉదయం నుంచి ఉచిత కంటి వైద్య శిబిరం, అలాగే రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు నాంది చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు చైర్మన్ బెల్లంకొండ శ్రీనివాస్, ట్రస్ట్ నిర్వాహకులు, కొల్లూరి హరి ప్రసాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాల నుంచి వసంత పంచమి సందర్భంగా, పేద ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో, ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. డాక్టర్ లచే కంటి వైద్య పరీక్షలనుచేసి, కంటిలో శుక్లాలు ఉన్న వారిని గుర్తించి,అవసరమైన 40 మందిని ఉచిత బస్సు సౌకర్యంతో రేకుర్తిలోని కంటి ఆసుపత్రిలో కరీంనగర్ లైన్స్ క్లబ్ సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్ లు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. తప్పకుండా ప్రభుత్వ రేషన్ కార్డు ఉండలని అన్నారు. ఈ వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ సభ్యులు సూచించారు.



## ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతర బహిరంగ వేలం పాట..

ప్రజా గొంతుక భీమదేవరపల్లి: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ శ్రీ సమ్మక్క- సారలమ్మ జరుగు జాతర ఉత్సవాలకు బహిరంగ వేలం పాట సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించబడినది.. ఈ వేలం పాటలో కొబ్బరికాయలు అమ్ముకుని హక్కు, బంగారం వేలం అమ్ముకొను హక్కు లు రెండు 1,35,000,125000 వేలం పాటలో గొల్లెన మహేష్ తగ్గించుకున్నారు. టెంకాయ చిట్టీలు ప్రత్యేక దర్శనం టికెట్ అమ్ముకునే హక్కు మాడుగుల క్రాంతి కుమార్, చిన్న తీర్థం కోళ్లు అమ్ముకొను హక్కు తకిల్ పాషా42000, జాతరలో పులిహోర లడ్డు అమ్ముకునే హక్కు171000, చిట్టికూరి నితిన్ లు వేలం పాటలో దక్కించుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్ రావు, ముల్కనూర్ గ్రామ సర్పంచ్ ప్రమోద్ రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..

## మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ




ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాంరెడ్డిచౌటుప్పల్(ప్రజా గొంతుక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులని చేయాలని సంకల్పం తో భాగంగా సోమ వారం రోజు చౌటుప్పల్ పురపాలక సంఘం బి ఆర్ కె ఫంక్షన్ హాల్ యందు చౌటుప్పల్ స్వయం సహాయక మహిళా సంఘాలచే సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో గత రెండు సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 591 మహిళ సంఘాలకు రూ.1,28,11,337/-(ఒక కోటి ఇరవై ఎనిమిది లక్షల పదకొండు వేల మూడు వందల ముప్పై ఏడు రూపాయలు) వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగింది మరియు 451సంఘాలకు గాను రూపాయలు 33,25,00,000/(ముప్పై మూడు కోట్ల ఇరవై ఐదు లక్షల రూపాయలు) వివిధ పథకాల ద్వారా వివిధ బ్యాంకుల నుండి రుణాలు మంజూరు చేయడం జరిగిందని,మహిళలు ఋణాలు తీసుకొని స్వయం ఉపాధి ని ఏర్పాటు చేసుకోవాలని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కమీషనర్ గారు తెలియ చేసారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులని చేయాలని సంకల్పం లో భాగంగా ఈరోజు చౌటుప్పల్ పురపాలక సంఘం బి ఆర్ కె ఫంక్షన్ హాల్ యందు చౌటుప్పల్ స్వయం సహాయక మహిళా సంఘాలచే సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో గత రెండు సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 591 మహిళ సంఘాలకు రూ.1,28,11,337/-(ఒక కోటి ఇరవై ఎనిమిది లక్షల పదకొండు వేల మూడు వందల ముప్పై ఏడుఐదువేలు రూపాయలు) వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగింది మరియు 451సంఘాలకు గాను రూపాయలు 33,25,00,000/(ముప్పై మూడు కోట్ల ఇరవై ఐదు లక్షల రూపాయలు) వివిధ పథకాల ద్వారా వివిధ బ్యాంకుల నుండి రుణాలు మంజూరు చేయడం జరిగిందని,మహిళలు ఋణాలు తీసుకొని స్వయం ఉపాధి ని ఏర్పాటు చేసుకోవాలని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కమీషనర్ తెలియ చేసారు.ఇట్టి కార్యక్రమంలో అతిథులుగా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి,డైరెక్టర్ నిరంజన్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి మున్సిపల్ మేనేజర్, డి.అంజయ్య ఆర్ ఓ, హనుమాన్ ప్రసాద్,సానిటరీ ఇన్స్పెక్టర్, కవిత టి ఎం సి,ఆర్ పి లు, సంఘాల సభ్యులు మొదలైన వారు పాల్గొన్నారు.




## వ్యవసాయ యాంత్రీకరణ కొరకు దరఖాస్తు సమర్పించాలి : మండల వ్యవసాయ అధికారి

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మంనేలకొండపల్లి మండలంలోని రైతులందరికీ తెలియజేయునది ఏమనగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద నేలకొండపల్లి మండలానికి గాను రోటవేటర్ (9), గడ్డిచుట్టే యంత్రం (స్ట్రా బేలర్) (1), మొక్కజొన్న వొలిచే యంత్రం (మేజ్ షెల్లర్ ) (1) సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయి. ఈ నెల 20 నుండి 22 వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుంది.కావున ఆసక్తి గల రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో (రైతు వేదిక) అప్లికేషన్లు సమర్పించగలరు. చిన్న, సన్నకారు ,ఎస్సీ, ఎస్టీ మరియు మహిళ రైతులకు 50% సబ్సిడీ, పెద్ద రైతులకు 40% సబ్సిడీ మీద ఇవ్వబడును. కావున ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారం తో పాటు1) ఆధార్ కార్డు జిరాక్స్ 2) పట్టాదారు పాస్ బుక్కు జిరాక్స్3) ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (=జ) - వ్యవసాయ అవసరాల నిమిత్తం జారీచేయబడినది.4) అర్హత: ఎకరం పైబడి ఉన్న రైతులు3) రైతు యొక్క పాస్ పోర్ట్ ఫోటోలు(2) లతో సంప్రదించగలరు. పూర్తి వివరాలకు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి గారిని సంప్రదించగలరు..



## రంగదాముని పల్లెగ్రామంలోజోరుగా సాగుతున్న ఉపాధి హామీ పనులు

జగిత్యాల జిల్లా జనవరి 19 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం రంగదాముని పల్లె గ్రామంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రంగధామునిపల్లె గ్రామానికి చెందిన నడిమెట్ల మహేష్ ఫీల్డ్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో 60 మంది ఉపాధి కూలీలు పనిచేస్తున్నారు. పెద్దగుట్ట ప్రాంతంలో కాంటూరు కందకాలు తవ్వకం పనులు చురుకుగా సాగుతున్నాయి.ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కూలీలు పనులు చేసి ఇంటికి వస్తున్నారు.ఒక రోజుకు 307 రూపాయలు డబ్బులు వస్తున్నాయని కూలీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా .అధికారులు ఏపీవో మల్లి వేణు పంచాయతీ కార్యదర్శి స్రవంతి రాథోడ్ ఎప్పటికప్పుడు ఉపాధి పనులపై పర్యవేక్షణ చేస్తూ పై అధికారులకు తెలియజేస్తున్నామని తెలిపారు

## గ్రామం లో పారిశుద్ధ అభివృద్ధి పనులు .



ప్రజా గొంతుక జనవరి 19 కాల్వ శ్రీరాంపూర్ : మండలంలోని జాఫర్ ఖాన్ పేట్ గ్రామంలో గ్రామంలోని పారిశుద్ధ అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ యాదగిరి జ్యోత్స్న శ్రీనివాస్ ప్రారంభించారు. పనులలో భాగంగాడ్రైనేజీ కాలువ లోని చెత్తాచెదారన్ని పారిశుద్ధ కార్మికులతో తీపించి,బ్లీచింగ్ పౌడర్ ను చల్లించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సర్పంచ్ మరుగుదొడ్ల నిర్మాణం,వ్యర్థాల నిర్వహణ,పరిశుభ్రమైన తాగునీరు, వ్యక్తిగత పరిశుభ్రత పై గ్రామ ప్రజలకు సర్పంచ్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ శంకర్, ఉప సర్పంచ్ తిప్పని శ్రావణి శ్రవణ్, వార్డ్ సభ్యులు చిన్ని,ఆనంద్, భార్గవి, రాజ్ కుమార్,అజయ్ గ్రామ ప్రజలు ఉన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం20
జనవరి2026



# మహిళా స్వశక్తి సంఘాలనుమరింత బలోపేతం చేయడమే ప్రభుత్వలక్ష్యం

జగిత్యాల జిల్లా జనవరి 19 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఇందిర మహిళ శక్తి సంబరాలు కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణ మహిళా స్వశక్తి సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ , జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ హాజరై మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలను అందజేశారు. ఈ సందర్భంగా మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, మహిళా స్వశక్తి సంఘాలను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళల అభివృద్ధి ద్వారానే సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా స్వశక్తి సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## జాతీయ సాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన మద్దూరు ఆదర్శ పాఠశాల విద్యార్థిని.

(ప్రజాగొంతుక. రిపోర్టర్. బాలకృష్ణ)జనవరి 19::మద్దూరు(దూల్మిట్ట) సిద్దిపేట జిల్లా, మద్దూరు మండల కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నటువంటి బానోత్ ఐశ్వర్య 2025 డిసెంబర్ కోస్గిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి ఎస్.జి.ఎఫ్ అండర్ 17, విభాగంలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని పాఠశాల ప్రిన్సిపల్ కోట నరేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలియపరచారు. అదేవిధంగా ఈనెల 19 నుండి 23 వరకు గుజరాత్ రాష్ట్రంలో సోమనాథ్ లో నిర్వహించనున్న జాతీయస్థాయి హ్యాండ్బల్ పోటీలలో భానోత్ ఐశ్వర్య పాల్గొనను ఉందని తెలిపారు. ఈ సందర్భంగా మద్దూరు ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు ఫిజికల్ డైరెక్టర్ దామెర ప్రేమ్ కుమార్, విద్యార్థిని బానోత్ ఐశ్వర్యను అభినందించి ఆమె జాతీయస్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.




# మండికారి బాలాజీకి జాతీయ ప్రతిభాపురస్కారం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన అతిపెద్ద అంతర్జాతీయ సాహిత్య--సాంస్కృతిక వేదిక శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నల్లమల ప్రాంతానికి చెందిన ప్రముఖ కవి, చిత్రకారుడు మండికారి బాలాజీకి జాతీయ ప్రతిభా పురస్కారం ప్రకటించారు. ఈ నెల 21న విజయవాడలో నిర్వహించనున్న కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మెన్ కత్తిమండ ప్రతాప్ చేతులమీదుగా ఈ పురస్కారం ప్రదానం చేయనున్నట్లు శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ శ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం పరిరక్షణకు మండికారి బాలాజీ చేస్తున్న విశేష కృషికి గాను ఈ పురస్కారం అందజేస్తున్నట్లు ఈశ్వరీ భూషణం తెలిపారు. ఈ పురస్కారం లభించిన సందర్భంగా మండికారి బాలాజీ, శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షుడు కత్తిమండ ప్రతాప్?కు, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణంకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# ఐద్వా బహిరంగ సభ ను జయప్రదం చేయాలి

గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 1 9 అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) 14వ జాతీయ మహాసభల సందర్భంగా హైదరాబాద్ లో ఈ నెల 25న జరిగే బహిరంగ సభలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా నాయకురాలు అలవాల సత్యవతి, మండల కార్యదర్శి మల్లెల నాగమణి లు పిలుపునిచ్చారు. స్థానిక మంగపతిరావు భవనంలో తాళ్లపల్లి రామా అధ్యక్షతన సోమవారం జరిగిన ఐద్వా మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న మహిళల అక్రమ రవాణాను అరికట్టాలని, సోషల్ మీడియాలో మహిళలపై అసభ్య ట్రోలింగ్ ను అరికట్టాలని డిమాండ్ చేశారు. జనవరి 25-28 తేదీలలో జరిగే జాతీయ మహా మహాసభలలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. 25న మధ్యాహ్నం ఒంటి గంటకు సుందరయ్య పార్క్ నుండి ప్రదర్శనగా బయలుదేరి బస్ భవన్ గ్రౌండ్ ఆర్టీసీ క్రాస్ రోడ్ లో జరిగే బహిరంగ సభ వరకు ప్రదర్శన కొనసాగి అక్కడ బహిరంగ సభ జరుగుతుందని మధ్యాహం రెండు గంటలకు జరిగే ఈ బహిరంగ సభలో మాజీ ఎంపీ బృందాకరత్, ఐద్వా జాతీయ అధ్యక్షురాలు కె. శ్రీమతి, ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం దావలే, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి లు హాజరవుతున్నారని ఈ బహిరంగ సభలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను, బహిరంగ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షురాలు చింత మౌనిక, కె. సుజాత,లక్ష్మీ, ఈశ్వరమ్మ, ఉమా,నీలమ్మ, లక్ష్మి తదితరులు ఉన్నారు.



# వైద్య శిబిరాన్ని సద్వినియోగంచేసుకోవాలి

గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 19 పాడి రైతులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పోచారం సర్పంచ్ బాదావత్ రమ్య అన్నారు. పశు గ్రామీణ అభివృద్ధి సంస్థ వరంగల్ పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గార్ల మండల పరిధిలోని పాత పోచారం గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని పశు వైద్యాధికారి సురేష్ కుమార్ తో కలిసి ఆమె ప్రారంభించారు ఈ శిబిరం ద్వారా ఎదకురాని 44 పశువులకు చికిత్స 26 పశువులకు సూడి పరీక్షలు 4 పశువులకు గర్భశోక చికిత్సలు 79 పశువులకు సాధారణ చికిత్సలు 36 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశు వైద్య శిబిరాల వలన పశువులలో గర్భసంబంధమైన సమస్యలు తెలుసుకుని వాటిని సకాలంలో చికిత్స చేయించి తిరిగి సూడి కట్టించవచ్చునన్నారు. ఈ శిబిరాలను పాడి రైతులు ఉపయోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భయ్యా సురేష్ కార్యదర్శి బానోత్ రమేష్ గోపాలమిత్ర సిబ్బంది శేఖర్ సంజీవ్ నగేష్ రవి రైతులు కేశబోయిన శ్రీను లింగాల భాస్కర్ మచ్చ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు పాలేరు లింకు కెనాల్ ప్రాజెక్టు,



గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 19సర్వేను అడ్డుకున్న సంబంధిత, రైతులు, జలసాధన కమిటీ నాయకులు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రుల, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీల, సమక్షంలో ఆన్లైన్లో పాలేరులో మున్నేరు పాలేరు లింక్ కెనాల్ ప్రాజెక్టును శంకుస్థాపన చేసిన తెల్లారి నుండి ఏలాంటి రైతుల అనుమతులు గ్రామసభలు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి పిసా చట్టాలు లాంటివి లేకుండా స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, అధికారుల ఆధ్వర్యంలో దుబ్బ గూడెం ఏరియా ప్రాంతంలో సర్వే చేస్తున్న వారిని అంజనాపురం కొంతమంది గిరిజన గ్రామస్తులు, సర్వే ఆయకట్టు, సంబంధిత రైతులు, మున్నేరు జలసాధన కమిటీ నాయకులు సమక్షంలో రైతుల నుండి ఎలాంటి ఆధారాలు లేకుండా చేస్తున్న సర్వేను నిలుపుదల చేయాలని, జివో 98 రద్దు పరచాలని, పాత మున్నేరు ప్రాజెక్టుని నిర్మాణం చేయాలని, గార్ల మండల ప్రాంతాన్ని ఎడారిగా మార్చవద్దని, నినాదాలు ఇస్తూ సర్వేను నిలుపుదల చేయడం జరిగినది. ఈ విషయం తెలుసుకున్న సంబంధిత గార్ల బయ్యారం డోర్నకల్ పోలీసులు సర్వే ప్రాంతానికి వచ్చి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తూ విచారణ చేపట్టడం జరిగినది. అడ్డుకుంటున్న సంబంధిత గ్రామ రైతులు గార్ల మండల జలసాధన కమిటీ నాయకులు, మానుకోట డి.ఎస్.పి మరియు సంబంధిత అధికారులతో, స్థానిక రెవెన్యూ అధికారులు, ఎలాంటి గ్రామసభలు గాని, నోటీసులు ఇవ్వకుండా సర్వే చేయడం సరైన పద్ధతి కాదని రైతుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, కోరుతూ డిమాండ్ చేస్తూ నినాదాలు చేస్తూ సర్వేను అడ్డుకోవడం జరిగినది. స్థానిక డిఎస్పి చొరవతో గ్రామ రైతులతో మున్నేరు జలసాధన కమిటీ నాయకులతో మరియు చర్చించి విషయాలు తెలుసుకుని ప్రస్తుతం సర్వేను నిలుపుదల చేస్తూ వాయిదా వేసినట్లు తెలిసినది.

# బిఆర్ఎస్ నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ లకు ఘన సన్మానం



చౌటుప్పల్(ప్రజా గొంతుక):చౌటుప్పల బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచ్,ఉప సర్పంచ్ పదవికి ఎంపిక కావడం గొప్ప విషయమని గ్రామా ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించుటలో ముందుండాలని,ఈ పదవులు సమర్థంగా నిర్వహించినట్లయితే తదుపరి ఉన్నత పదవులలో రానిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రైతు నాయకులు ముప్పడి శ్రీనివాస్ గౌడ్,మండల పార్టీ ప్రధానకార్యదర్శి ఆల్మాసిపేట కృష్ణ,ఉపాధ్యక్షులు చిన్నంబాలరాజు కురుమ,యాట యోగానందం, రిక్కల భాస్కర్ రెడ్డి, మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి,మాజీ కౌన్సిలర్ తాడూరు పరమేష్ ,నూతన సర్పంచులు సమ్మిరెడ్డి భారతమ్మ జనార్ధన్ రెడ్డి,సుర్వి మల్లేష్ గౌడ్, గుండెబోయిన శిరీష ఇస్తారి యాదవ్,అన్నాలపు నరేష్ ముదిరాజ్,కాకి శ్రీలత సుందర్, ఉపసర్పంచ్ బోయిన లింగస్వామి,సుర్కంటి శ్రీధర్ రెడ్డి,కందగట్ల సురేందర్ రెడ్డి, నరసింహ మండల నాయకులు గంగాదేవి రమేష్ డబ్బటి ఉపేందర్ గౌడ్ కత్తుల సాయికుమార్ పిఎసిఎస్ డైరెక్టర్ పబ్బతి వెంకటయ్య గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బతి ఆంజనేయులు గౌడ్ కడగంటి రాజు,బోరం ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రైతులు పథకాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి





గండీడ్ జనవరి 19 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం వ్యవసాయ రంగంపై ఆధారపడిజీవిస్తున్న రైతులందరూ తమ ప్రయోజనాల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పని సరి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాధమ్మ తెలిపారు. గండీడ్ మండ లంలోని ఇప్పటివరకు కేవలం 60 శాతం మంది రైతులు మాత్రమే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్నా రని, ఇంకా 40 శాతం మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే ప్రభుత్వ పథకాలు కోల్పోతారని ఏవో ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తమ ఆధార్ కార్డు, పొలం పాస్ బుక్ జిరాక్స్, మరియు ఆధార్ కార్డుకు లింకు ఉన్న ఫోను తీసుకొని సంబం ధిత మీసేవ సెంటర్ మరియు మండల వ్యవసాయ శాఖ అధికారులను సం ప్రదిస్తే ఫార్మర్ రిజిస్ట్రీ సులభంగా చేసుకోవచ్చని ఆమె సూచించారు. మరో వారం రోజు లోపల మాత్రమే ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశం ఉంటుందని, గడువు ముగిసిన తర్వాత చేసుకునేం దుకు అవకాశం లేదని సూచించారు.



# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

కుల్కచర్ల ఎస్సై.రమేష్ కుమార్. కులకచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక ఎస్సై.రమేష్ కుమార్ యువతకు ప్రయాణాల విషయంలో కొన్ని సూచనలు చేశాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్.ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని అన్నారు. దూర ప్రయాణాలకు ప్రయాణం చేసేటప్పుడు టూ వీలర్,ఫోర్ వీలర్ జాగ్రత్తగా వాహనాలను నడపాలని తెలిపారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదు. సీట్ బెల్టు అదేవిధంగా ఎలిమెంట్ తప్పనిసరిగా పెట్టుకొని వాహనాలను నడపాలని మార్గదర్శకాలను చేశారు.



## సీఎం సహాయనిధినిరుపేదలకువరం

డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్.ఆంజనేయులు.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల అనుసారంగా కులకచర్ల మండలం చెల్లా పూర్ హనుమ నాయక్ తండ కమ్లి బాయ్ 16000,కుల్కచర్ల ఎండీ అక్బర్ 20,000,కనకం మొగులన్న తిరుమలాపూర్ 18,000 గ్రామానికి చెందిన బొల్ల అభి వర్షిత్ అనే వ్యక్తికి సీఎం రిలీఫ్ పండు ద్వారా చెక్కును పంపిణీ డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్.ఆంజనేయులు ముదిరాజ్ చేతుల మీదుగా పంపిణీ చేసినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం చెక్కు రావడం గొప్ప విషయం అన్నారు.అదేవిధంగా బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గోపాల్ నాయక్, యూత్ అధ్యక్షులు జంగయ్య, కాంగ్రెస్ యువ నాయకుడు లాలు,స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్వరితగతినఇండ్లనిర్మాణాలుజరగాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక(పాపన్నపేట, జనవరి 19) కొడపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.





విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయుల పాఠాల బోధన,ఎలా చదువుతున్నారు. హాజరు ఎలా ఉందని అడిగారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండి చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. పదవ తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని,విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలన్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్టులలో వెనకబడి ఉన్నారో తెలుసుకొని వారి పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం కొడపాక గ్రామంలో నూతనంగా నిర్మింస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి,నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆరోగ్యం,హౌసింగ్ ఏఈ అరుణ్,గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.




## పోలీసింగ్ వ్యవస్థలో తనదైన శైలి..

నేర నియంత్రణలో ప్రత్యేక శ్రద్ధ..ప్రజలలో పోలీసులపై అపార విశ్వాసం..ప్రత్యేక కథనం వంగర పోలీస్ స్టేషన్...ప్రజా గొంతుక భీమదేవరపల్లి:- హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గ్రామమైన వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో వంగర, రంగయ్యపల్లి, రాంనగర్, రత్నగిరి, మాణిక్యపూర్, గాంధీనగర్ మొదలుకొని ఆరు గ్రామాలు ఉన్నాయి.. వంగర ఎస్సై దివ్య ఆధ్వర్యంలో నిరంతరం ప్రజలతో మమేకమై, పోలీసింగ్ వ్యవస్థను ప్రజలకు వివరిస్తూ, నేర నియంత్రణ తగ్గించడం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతూ, ప్రజలకు అవసరమైన నమ్మకాన్ని కలిగిస్తుంటారు.. డయల్ 100, సైబర్ నేరాలపై అవగాహన, బాల్య వివాహాల నియంత్రణ, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు నుండి యువతను కాపాడడం, డిజిటల్ హాకింగ్, రోడ్డు భద్రతా ప్రమాణాలు, డ్రంక్ అండ్ డ్రైవ్లు, వాహనాల తనిఖీలు మొదలగు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, నేర నియంత్రణ చేయడంలో నిరంతరం ముందుంటున్నారు.. వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో సైకిల్ పై పెట్రోలింగ్ ప్రారంభించి, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రశంసలు కూడా అందుకున్నారు.. రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించే వారిని అభినందించడం, సత్కరించడం వంటివి చేసి, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించే విధంగా ప్రోత్సహించడం, వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించి, ఉత్తమ పోలీస్ స్టేషన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా విశేష సేవలు అందిస్తున్నారు.. దరఖాస్తు కోసం వచ్చేవారిని గౌరవిస్తూ, ఫిర్యాదు స్వీకరించడం, తగిన సమాచారాన్ని సేకరించడం, సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించడం, ద్వారా ప్రజలు ఫ్రెండ్లీ పోలీసింగ్ ను ఇష్టపడుతున్నారు.. ఉన్నత అధికారులు తనిఖీలు నిర్వహించిన వంగర పోలీసుల పనితీరుపై సంతృప్తి చెందడం, ముందుకు సాగే ఇతర అంశాలపై సూచనలు చేయడం కూడా జరుగుతున్నాయి.. ప్రతిరోజు సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల నిర్వహిస్తూ, వాహనాలు ప్రమాదాలుకు గురికాకుండా, కాపాడుతున్నారు..

## జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో....

బాల్యవివాహాలనిర్మూలపైఅవగాహనకార్యక్రమం.జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ.ప్రజా గొంతుకజిల్లాస్టాఫ్,రిపోర్టర్ఎద్దులదేవేందరరెడ్డిజోగులాంబగద్వాల జిల్లామహిళాశిశు సంక్షేమశాఖ,జిల్లాబాలలపరిరక్షణవిభాగంఆధ్వర్యంలోబాల్యవివాహ్.ముక్తభారత్100రోజుల,ప్రోగ్రాంలోభాగంగాబాల్యవివాహాలనిర్మూలనపైనసర్వీస్.ప్రొవైడర్స్,కు,పురోహితులు,ఖాజీలుపాస్టర్స్,ఫోటోగ్రాఫర్స్,వీడియోగ్రాఫర్స్,టెంట్.హౌస్ మరియుప్రింటింగ్ ప్రెస్ వారికి అవగాహన కార్యక్రమంనిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా మానవపాడు ఐసిడిఎస్.ప్రాజెక్టుఆఫీసర్.సుజాతహాజరయ్యారు. ఈసందర్భంగాఆమెమీడియాతోమాట్లాడుతూ బాల్యవివాహాలు,బాలలభవిష్యత్.కుఅడ్డంకులనిఆమెతెలిపారు.కావునబాల్యవివాహాలను ఎట్టిపరిస్థితులలోప్రోత్సహించవద్దనిసిడిపిఓ సుజాత అన్నారు.ముఖ్యంగాఆడపిల్లలపెళ్ళిలఏర్పాటులోముందుగాతెలిసేదేతల్లిదండ్రులకుమీరుపెళ్లిఏర్పాట్లు చేసేముందు పిల్లల వయస్సుముందేధ్రువీకరించుకోవాలనిసిడిపిఓ సూచించారు.చైల్డ్,మ్యారేజ్.ప్రొహిబిషన్,చట్టంప్రకారంఅబ్బాయికి21సంవత్సరాలు,అమ్మాయికి 18సంవత్సరాలుపూర్తికాని నిండి ఉండాలని, లేని పక్షంలోఅట్టిబాల్య వివాహాలనుప్రోత్సహించిన వారినీశిక్షార్హులుగా పరిగణించ బడతారని సిడిపిఓహెచ్చరించారు. చైల్డ్ మ్యారేజ్ చేయడం వల్ల పిల్లల భవిష్యత్తు మనమే కాలరాసినట్టు అవుతుందనిఈసందర్భంగా సిడిపిఓసుజాత తెలియజేయడంజరిగింది.



పిల్లలందరూకూడాబడిలోఉండాలనిపెద్దలందరికీకూడాపనిలోఉండాలనితెలియజేయడంజరిగింది.నేటిబాలలేరేపటి పౌరులనే నినాదాన్ని అందరూకూడాఅమలు చేయాలని,మరియుపిల్లలందరూఉన్నతచదువులుచదివిఉన్నతస్థాయిలో ఉన్నత స్థాయికి చేరుకోవాలనిసిడిపిఓఆకాంక్షించారు.బాల్య వివాహం చేస్తే, చైల్డ్ మ్యారేజ్ చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలుతీసుకుంటామని ఒక లక్ష రూపాయలు జరిమానారెండుసంవత్సరాలు జైలు శిక్ష ఇవి రెండుకూడాఏకకాలంలోఉంటాయని సిడిపిఓ సుజాతతెలియజేయడంజరిగింది.బాల్యవివాహానికిసహకరించిన వారి పైన కూడాకేసులు నమోదుచేయడంజరుగుతుందనిసిడిపివోతెలిపారు.పిల్లలకుఎలాంటిసమస్యలుఉన్న100,1098కుఫోన్,చేసిచెప్పండనిసిడిపిఓసుజాత తెలియజేశారుఇటిక్యాలమండలడిప్యూటీ తాహసిల్దారు నందిని మాట్లాడుతూ బాల్య వివాహ ముక్త్ భారత్ లో భాగంగా, బాల్యవివాహాలు లేని రాష్ట్రాన్నిమరియుభారతదేశాన్నినిర్మించుకోవడంకోసంసర్వీస్.ప్రొవైడర్స్ యొక్క పాత్ర కూడా చాలాముఖ్యమనినందినితెలిపారు.బాల్యవివాహం,చేసేకార్యక్రమాలలోసర్వీస్,ప్రొవైడర్స్,ఎవరుకూడాపాల్గొనకూడదుమరియుప్రోత్సహించవద్దనికోరడంజరిగింది.ఎక్కడైనాబాల్యవివాహాలుజరుగుతున్నట్లయితే 1098, 100, జిల్లా బాలల పరిరక్షణ విభాగానికిసమాచారాన్ని అందజేయాలని కోరడంజరిగింది.మంలో జిల్లా బాలలసంరక్షణఅధికారినరసింహ,బాలలసంరక్షణఅధికారిజోగురవి మండల విద్యాధికారి వెంకటరాములు,ఏఎస్ఐసుధాకర్,మండలఏపీఎం సలోని,చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ శివలీల, చిట్టెమ్మ,సరోజ,తదితరులు పాల్గొన్నారు.



## ఖోఖో లో కుర్తివాడకు ప్రథమ స్థానం

ప్రజాగొంతుక (పాపన్నపేటజనవరి 19) సంగారెడ్డిలోని డా. బీఆర్ అంబేడ్కర్ మైదానంలో ఈనెల 17 నుంచి 19 వరకు జరిగిన "సంసద్ ఖేల్ మహోత్సవ్ 2026" క్రీడా పోటీల్లో కుర్తివాడ యువకులు సత్తా చాటారు. ఖోఖో విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి, ట్రోఫీతో పాటు రూ.25,000 రివార్డును కైవసం చేసుకున్నారు. ట్రోఫీ మరియు రూ.25,000 చెక్కును మెదక్ ఎంపీ రఘునందన్ రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ పోటీల్లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని 15-17 ఏళ్ల లోపు వయస్సు గల క్రీడాకారులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన క్రీడాకారులు దినేష్ గౌడ్ (కెప్టెన్), అనిల్ పెంటయ్య, నవదీప్, రితీష్, మహేష్, జెట్సన్, ప్రవీణ్, ప్రదీప్, జస్వంత్, శివానంద, ఆంజనేయులు, ఆకాష్, వంశీ, రఘునాథ్, విజయ్ (కోచ్), హరీష్ (కోచ్) అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ప్రథమ స్థానంలో నిలవడం పట్ల గ్రామస్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.



## పిల్లలకు నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందించడం అభినందనీయం

ప్రజా గొంతుక న్యూస్,(జనవరి 19)సూర్యాపేట: పిల్లల అవసరం తెలుసుకొని యూనిఫామ్స్, నోట్ బుక్స్ అందించడం అభినందనీయమని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం 10వ వార్డు కుప్పిరెడ్డి గూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో 10 వ వార్డు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, సోమమ్మ మనవడు విశ్రుద్ రాదే నందన్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రతి గ్రామంలో ఎందరో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నవాళ్లు ఈరోజు అమెరికా, లండన్, కెనడాలో స్థిరపడిన వాళ్లు ఉన్నారని అలాంటివాళ్లు ఈ విధంగా ఆర్థిక సహాయం చేస్తే బాగుంటుందని తెలిపారు. అనంతరం పాఠశాలకు కావలసిన ఆట వస్తువులను, పిల్లలు చదువుకోవడానికి చాట్స్ పందిరి మల్లేశు అందిస్తాను అని అనడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో దండు మైసమ్మ దేవాలయం చైర్మన్ తంగేళ్ల కర్ణాకర్ రెడ్డి, చింతమల్ల రమేష్, పంతంగి దశరథ, చింత వెంకన్న, కనుకు వెంకన్న, వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఆదిమల్ల కృష్ణ, బాలయ్య, నరేష్, కృష్ణ, ఉపేందర్ రెడ్డి, ఉప్పమ్మ, ధనమ్మ, తిరుపమా, సుహాసిని, శివాని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ క్రీడల్లో రాణించాలి..

జాతీయ పెన్సింగ్ క్రీడాకారుడు కొడుదుటి పార్థసారథి కి ఘన సన్మానం. డిసిసి ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన కొడుదుటి పార్థసారథి జాతీయస్థాయి ఫెన్సింగ్ క్రీడల్లో 20 నేషనల్స్ ఆడి ఉత్తమ ప్రతిభ కనబరచడంతో డిసిసి ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి, రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొలసని శ్రీధర్ రెడ్డి వారి నివాసంలో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలోనే కాదు అంతర్జాతీయ క్రీడల్లో సత్తచాటి కుల్కచర్ల గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కొనియాడారు.ఒక సామాన్యమైన కుటుంబంలో జన్మించి కష్టపడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవడం గర్వంగా ఉందని అన్నారు.ముఖ్యంగా క్రీడా విషయాల్లో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో మీకు ఎల్లప్పుడూ మా వంతు సహకారాలు ఉంటాయని సూచించారు.చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉద్యోగరీత్యా జీవితంలో స్థిరపడాలని అన్నారు. తల్లిదండ్రులు కన్న కలలను వారి పిల్లలు సాధించినప్పుడే వారి కళ్ళల్లో ఆనందం ఉప్పొంగిపోతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కరాటే పోటీలో చిన్నారి కొమ్ము అపూర్వ నందిని ఉత్తమ ప్రతిభకు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి జోగు వెంకటయ్య గౌడ్.ఎర్ర శ్రీనివాస్ రెడ్డి,ఘంటసాల పెంటయ్య,కొమ్ము ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ తాలూకా జనరల్ సెక్రెటరీ కొడుదుటి భాను, తదితరులు ఉన్నారు.



### రామకృష్ణాపూర్ లో ఇందిరా మహాశక్తి సంబరాల్లో

## పాల్గొన్న కార్మిక మైనింగ్ ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో సోమవారం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఇందిరా మహాశక్తి సంబరాల్లో పాల్గొని స్వయం సహాయక మహిళ సంఘాల మహిళలకు 1.71కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను అందజేసినారు అనంతరం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూమహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించేలా మహిళ స్వయం సహాయ సంఘాల మహిళల అభివృద్ధి కోసం వడ్డీ లేని రుణాలు,పెట్రోల్ బంక్ లకు కల్పిస్తున్నాం. అనిఎమ్మెల్యే గా గెలుపొందిన తర్వాత క్యాతనపల్లి మున్సిపల్ లో 35 కోట్లతో సీసీరోడ్లు,డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయి.గత బిఆర్ఎస్ 10 ఏండ్ల పాలనలో గ్రామాలు పట్టణాల్లో ఏమి అభివృద్ధి చేయలేదు.కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు లు చేపట్టారు.క్యాతనపల్లి లో 16 వందల కొత్త రేషన్ కార్డులు జారీ చేశాం. అర్హులైన పేదలకు 150 ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తాం. ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం20 జనవరి2026

# నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో ఉపాధి

గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 19 జిల్లాలో నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో, మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ద్వారా ప్రముఖ సంస్థ అయిన " వెంకట్ సాయి ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ( అధీకృత జాన్ డీర్ ట్రాక్టర్ కంపెని డీలర్ ), నందు మహబూబాబాద్, మరిపెడ, తొర్రూరు ప్రాంతాల్లోని కంపెని సర్వీస్ విభాగాల్లో టెక్నీషియన్/ మెకానిక్ / హెల్పర్ గా ఉద్యోగ అవకాశాలను కల్పించడం కొరకు తేది: 21.01.2026 న జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్థులు తేది: 21.01.2026 న ఉదయం 10.30 గం. ల నుండి మధ్యాన్నం 2.00 గం.ల వరకు రూమ్ నెంబర్ 25, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(నూతన కలెక్టరేట్) కురవి రోడ్ , మహబూబాబాద్ అడ్రస్ నందు గల జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం లో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఉపాధి అధికారి గారు కోరినారు .మరిన్ని వివరాలకు జిల్లా ఉపాధి కార్యాలయంలో సంప్రదించి వివరాలు పొందవచ్చునని ఈ సందర్భంగా అధికారి పేర్కొన్నారు. డి.పి.ఆర్.ఓ., మహబూబాబాద్ చే జారీ చేయనైనది.




# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత...

వంగర ఎస్సై దివ్య...ప్రజా గొంతుక భీమదేవరపల్లి:- రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర ఎస్సై దివ్య పేర్కొన్నారు.. ఈ సందర్భంగా జాతీయ రహదారి భద్రత మహోత్సవాలలో భాగంగా వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో అరైవ్ & అలైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు.. అనంతరం అధిక ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, రోడ్డు ప్రమాదాలలో మరణించిన కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడి, వారి మనోవేదన తెలుసుకున్నారు.. ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా అనేక జాగ్రత్తలు తీసుకోవచ్చని, ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, మద్యం తాగి వాహనాలు నడపకుండా ఉండడం, అతివేగంగా వాహనాలు నడపడం వంటివి నిరాకరిస్తే రోడ్డు ప్రమాదాలు జరగవుని సూచించారు.. ఈ కార్యక్రమంలో వంగర పోలీస్ సిబ్బంది, రోడ్డు ప్రమాదాల బాధితులు తదితరులు పాల్గొన్నారు..



# తల్లి దివ్యంగుల సేవా సమితిమండల అధ్యక్షులుగా ఎర్ర తిరుపతిరెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట(జనవరి19) :హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలో తల్లి దివ్యాంగుల సేవాసమితి గౌరవ అధ్యక్షులు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు గజ్జి శంకర్ ఆధ్వర్యంలో తల్లి దివ్యాంగుల సేవాసమితి మండల అధ్యక్షలుగా ఎర్ర తిరుపతి రెడ్డి ఎన్నికైనట్లు గజ్జి శంకర్ తెలిపారు ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ దివ్యాంగులకు విద్య, ఉపాధి, సమానత్వం, గౌరవం వంటి అన్ని రకాల హక్కులను ప్రభుత్వం బాధ్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా సంఘాన్ని బలోపేతం చేయాలి

– జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఒక లక్ష రూ॰ చెక్కు ను అందజేసిన మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి




ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 19)సూర్యాపేట: రెడ్డిలంతా ఐక్యంగా ఉండి రాజకీయాలకతీతంగా రెడ్డి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి, లు అన్నారు. సోమవారం స్థానిక సీతారామ ఫంక్షన్ హాల్ లోఏర్పాటు చేసిన రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంతో పాటు క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరికి సేవ చేసే గుణం రెడ్డిలదని అందుకే మనమంటే సమాజానికి ఈర్శ్య అన్నారు. మనలో అనేక మంది డాక్టర్లు, లాయర్లు ఉన్నారని వారంతా ప్రతి రోజు ఓ గంట పాటు మన వర్గానికి ఉచిత సేవలు అందించాల్సింది విజ్ఞప్తి చేశారు. రెడ్డిలంటే పౌరుషమని, నాయకత్వం, త్యాగగుణమని లీడర్ షిప్ అనేది రెడ్డిలు తయారు చేసుకుందే తప్ప ఎవరో ఇస్తే వచ్చింది కాదన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రెడ్డి సంక్షేమ భవన్ ఏర్పాటుకు నూతన కార్యవర్గం కృషి చేయాలని అందుకు కావాల్సిన మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పేద విద్యార్థుల చదువు కోసం విద్యానిధికి రూ లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కొండపల్లి వెంకట్ రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా చిలుముల సునీల్ రెడ్డి, కోశాధికారిగా మద్ది సైదిరెడ్డి, ఉపాధ్యక్షులుగా తుమ్మ రాంచంద్రారెడ్డి, కొండేటి విజయ్ పాల్ రె డ్డి, కాసర్ల చంద్రారెడ్డి, దండ అరవింద్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా గంగ లింగారెడ్డి, చిలుముల శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల శ్రీధర్రెడ్డి, చిలుముల సైదిరెడ్డి, కో-ఆర్డినేటర్లుగా దండ వెంకటరెడ్డి, కొణతం వెంకట్రాంరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా వెన్న వెంకటరెడ్డి, గుత్త సోమిరెడ్డి, గవ్వ కేశవరెడ్డి, మంగళంపల్లి వీరారెడ్డి, వెన్న లింగారెడ్డి, పగడాల ఉపేందర్రెడ్డి, గుత్తికొండ రమేష్ రెడ్డి, సామ వెంకటరెడ్డి, ముదిరెడ్డి వెంకటరెడ్డి, చింతరెడ్డి పాపిరెడ్డి, ఏలేటి ప్రవీణ్ రెడ్డి, సూరం అనిల్రెడ్డిలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, గోదాల రంగారెడ్డి, నూకల సుదర్శన్ రెడ్డి, వెంకటరెడ్డి, ఇరిగి కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమాలు కెసిఆర్ కే సాధ్యం...



ప్రజా గొంతుక: సంగారెడ్డి ప్రతినిధి:అభివృద్ధి సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ కే సాధ్యమని. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాటల గారడితో పేద ప్రజలను మోసం చేస్తున్నారని మాజీ కార్పొరేషన్ చైర్మన్. మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మఠం బిక్షపతి అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని బసవ సేవా సదన్ ఫంక్షన్ హాల్ లో పట్టణ పార్టీ అధ్యక్షుడు చీల మల్లన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పార్టీ శ్రేణుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథులుగా హాజరై కాంగ్రెస్ పార్టీ ముందు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు కాని హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేయడమే తప్ప వారు చేసిందేమీ లేదన్నారు. 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత కెసిఆర్ దే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో నెలకు 2500 ఇస్తానని. 22 నెలలుగా 55000 బాకీ పడ్డారని. అదేవిధంగా దివ్యాంగుల పెన్షన్ 6000 రూపాయలు ఇస్తానని ఒక్కరికి 44 వేల బాకీ. వృద్ధుల పెన్షన్ 4000 హామీ. 22 నెలలుగా 44 వేల బాకీ. రైతు భరోసా4 ఎకరాకు రైతుకు 76 వేల బాకీ. రుణమాఫీ రెండు లక్షల బాకీ , నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు బాకీ. నిరుద్యోగ భృతి 88 వేల బాకీ. ఆటో కార్మికులకు సంవత్సరానికి 12000 ఇస్తానని. 22 నెలలుగా 24 వేల బాకీ. రైతు కూలీలకు ఉపాధి హామీ సంవత్సరానికి 12000 చొప్పున నెలలుగా 24 వేల బాకీ. పేదింటి ఆడపిల్లల పెళ్ళికి తులంబంగారం బాకీ. అదేవిధంగా చదువుకునే విద్యార్థులకు స్కూటీ మోటార్ సైకిల్ బాకీ. విద్యా భరోసా కార్డు విద్యార్థులకు 5 లక్షల బాకీ. ఇలా 420 భరోసాలు చెప్పి చేయడమే తప్ప వాళ్లు చేసింది ఏం లేదన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు ఎన్నికల సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ బాకీ కార్డు అందజేసి బిఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. జగ్గారెడ్డి వేల మంది ఇళ్ల పట్టాలు ఇచ్చి రెండు సంవత్సరాలలో మాట్లాడకుండా మున్సిపల్ ఎన్నికల ముందు రెండు నెలలలో పట్టాకు పొజిషన్ చూపిస్తానడం హాస్యాస్పదమన్నారు ఆయన మాటల గారడితో పేద ప్రజలను మోసం చేయడమే తప్ప ఇది నిజం కాదన్నారు. ప్రభుత్వ అధికారులు ఇండ్ల పట్టాల జీవో ఎక్కడా లేదని జగ్గారెడ్డి ప్రజలను మరోసారి మోసం చేయడమే అన్నారు. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ వచ్చిన సంగారెడ్డి నియోజకవర్గలు నన్ను ఊడగొట్టారని నేను మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయను. ఓట్లు అడగను అంటూనే ఆయన భార్య పోటీ చేస్తుందంటారు. ఎప్పుడు ఏం మాట్లాడుతాడు ఆయనకే తెలవదు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో సదాశివపేట సంగారెడ్డి మున్సిపాలిటీలకు కోట్ల రూపాయలఅభివృద్ధి నిధులు మంజూరు చేయించింది. టిఆర్ఎస్ పార్టీ సంగారెడ్డిఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన పేద ప్రజల సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ లబ్ధిపొందారని. ఈ ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారం ఇవ్వాల్సిన కాంగ్రెస్ బాకీ కార్డు అందజేసి. పది సంవత్సరాల పాలనలో పేద ప్రజలకు కెసిఆర్ అందజేసిన సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు. కార్యకర్తలు. తెలియజేసి సదాశివపేటలో మున్సిపల్ కార్యాలయం పై బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడూరి రమేష్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు సుధీర్ రెడ్డి .అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు . బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీరేశం.. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్. చింత సాయినాథ్. మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్. మాజీ కౌన్సిలర్లు సాతాను శ్రీశైలం. ఆకుల శివ ఇంద్రమోహన్ గౌడ్. శ్రీనివాస్. సత్యం. మోబిన్. నసిర్. కౌప్షన్ సభ్యులు అంజయ్య. కలీమ్ పటేల్. నాయకులు దిదిగి నాగేష్. పెద్ద గౌడ్. అవినాష్. కాజా తదితర నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్తంభం...

## ప్రజా గొంతుక క్యాలెండర్ ఆవిష్కరించిన కొమ్మూరి...





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రజా సమస్యలను ప్రధాన అజెండాగా తీసుకుంటూ నిస్పక్షపాతత్వం, వాస్తవికత, బాధ్యతాయుత జర్నలిజంతో పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న ప్రజా గొంతుక దినపత్రిక సమాజానికి సరైన దిశానిర్దేశం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి, రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద ప్రజా గొంతుక దినపత్రిక సీఈఓ, చీఫ్ ఎడిటర్ చింతల మధు కృష్ణ, ప్రజా గొంతుక దినపత్రిక రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రాంతీయ సమస్యలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకువచ్చే బాధ్యతను ప్రజా గొంతుక దినపత్రిక సమర్థంగా నిర్వర్తిస్తోందని కొనియాడారు. వార్తల ప్రదర్శనలో స్పష్టత, సమతుల్యత, నిజాయితీని పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని ప్రశంసించారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభమని పేర్కొన్న ఆయన, ప్రజలకు ఉపయోగపడే సమాచారాన్ని అందిస్తూ ప్రజా గొంతుక దినపత్రిక మరింత బలోపేతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోజనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎండి మసూద్, జిల్లా సందీప్, మాసాపేట రవీందర్ రెడ్డి, గుర్రపుబాలరాజు, సర్పంచ్అల్వాలనర్సింగరావు, టిపిసిసి ఎస్సీ సెల్ కన్వీనర్ జంగిటి నరేష్ ,మల్లవరం అరవింద్ రెడ్డి,నిమ్మతి మహేందర్ రెడ్డి, మేడ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ కొండా హరికృష్ణ,పోచన్నపేట కాంటెస్ట్ సర్పంచ్ అభ్యర్థి కొయ్యడి శ్రీనివాస్,సద్దినరసింహారెడ్డి , దత్తరపు నరేష్,సోషల్ మీడియా ఇంచార్జ్ కొక్కలకొండ బాబు, జంగిటి సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.